అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 10 ఆగస్టు 2026 | పేజీలు : 04

తాడిపత్రిలో పొలిటికల్ హీట్

- నేడు టిడిపి, వైఎస్ఆర్‌సిపి పోటాపోటీ కార్యక్రమాలు
- అనుమతి లేదన్న పోలీసులు
- కార్యక్రమాల ఏర్పాటుకు సర్వం సిద్ధం చేసుకున్న ఇరు పార్టీలు

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రిలో రాజకీయాలు వేడెక్కాయి. తెలుగుదేశం, వైసిపి నేతలు పోటాపోటీగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు నేతల ప్రకటనలతో పొలిటికల్ హీట్ పెంచినట్లు అయింది. సోమవారం తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తాడిపత్రికి రావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో డీఎస్సీ అక్రమాలపై వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రమైన తాడిపత్రిలో సోమవారం నిర్వహించడానికి మాజీ ఎమ్మెల్యే, తాడపత్రి వైసిపి సమన్వయకర్త కేతిరెడ్డి పెద్దారెడ్డి నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు యల్లనూరు, పుట్లూరు మండలాలకు చెందిన వారు కూడా తరలి రావాలని ఆహ్వానాలు పంపినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం. ఈ పరిస్థితుల్లో సోమవారం రోజు రెండు పార్టీలు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులతో కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి రంగం సిద్ధం చేసుకోవడంతో హై టెన్షన్ నెలకొంది. తాడపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి గత కొన్ని రోజులుగా చేస్తున్న ప్రకటనలతో తాడిపత్రిలో రాజకీయాలు వేడెక్కాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా తాడిపత్రిలో వైసీపీ నిర్వహించే కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి ముఖ్య నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో పాటు ఇతర నియోజకవర్గ స్థాయి నాయకులు ఈ కార్యక్రమానికి వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్‌సిపి నాయకులు జిల్లా ఎస్పి నుంచి అనుమతి తీసుకున్నట్లు చెబుతున్నారు. తాడిపత్రిలో వైఎస్ఆర్‌సిపి నాయకులు ఏ కార్యక్రమం చేసినా అందుకు తగినట్లు టిడిపి నాయకులు పోటీగా కార్యక్రమాలు చేస్తుండడంతో పోలీసులకు సవాల్‌గా మారుతోంది. ఇరు వర్గాలు ఎదురెదురుగా వస్తే అదుపు చేయడం కష్టమని, తద్వారా శాంతిభద్రతల సమస్య నెలకొంటుందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికల్లో చెలరేగిన ఘర్షణలను పోలీసు అధికారులు గుర్తు చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయి నుంచి ప్రతి మండలం నుంచి టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు తప్పనిసరిగా తాడిపత్రికి రావాలని టిడిపి నాయకులు ఫోన్లు చేసి చెబుతుండడంతో తాడిపత్రిలో ఏమి జరుగుతుందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తమపై ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగానే తాడిపత్రి నియోజకవర్గంలో కూడా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్నామని తాము ఏ కార్యక్రమం చేసినా అధికార పార్టీ నాయకులు పోలీసుల సహకారంతో అడ్డుకుంటున్నారని విమర్శిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం యాడికి, పెద్దవడుగూరు మండల కేంద్రాల్లో డీఎస్సీ అక్రమాలపై చేపట్టిన దీక్షా శిబిరాల వద్ద టీడీపీ నాయకులు హల్చల్ చేసి అడ్డుకున్నారని ప్రజాస్వామ్యంలో ఎవరైనా నిరసనలు చేసే హక్కు కలిగి ఉన్నారని పెద్దారెడ్డి పేర్కొంటున్నారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నేతలు వైసిపి హయాంలో తాడిపత్రి ప్రాంతంలో జరిగిన సంఘటనపై ఎందుకు నోరు విప్పరని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నిస్తున్నారు. నాకు వైసిపి వ్యతిరేకం కాదని, పెద్దారెడ్డి వ్యతిరేకమని జె.సి చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో తాడిపత్రిలో సోమవారం జరిగే ఇరు పార్టీల కార్యక్రమాలకు పోలీసులు అనుమతి ఇస్తారా లేక అడ్డుకుంటారా అన్నది తెలియాల్సి ఉంది.

రక్తదానం ప్రాణదానంతో సమానం

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

సాహిత్యవిమర్శను శాస్త్రీయ స్థాయికి తీసుకుపోవాలి

>> 4

సొంత భవనాలు లేవు.. వసతులు లేవు..!

- ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న ఉద్యోగులు
- ఇది డీఐజీ, డీఆర్, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిస్థితి
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

అద్దె భవనంలో ఉన్న జిల్లా రిజిస్ట్రార్, అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రభుత్వానికి అత్యధిక ఆదాయాన్ని తీసుకువచ్చే శాఖల్లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. ఆ శాఖలోని డీఐజీ, డీఆర్, పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాలలో ఉంటుండటంతో అందులో వసతులు లేక ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం రాష్ట్ర ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అనంతపురం జిల్లాలో 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. అందులో సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలు ఉన్నాయి. అందులో జిల్లా కేంద్రంలో రామ్ నగర్ లో ఉన్న అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రుద్రంపేటలో ఉన్న అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, అలాగే పామిడి, కనేకల్లు, గుంతకల్లు, కళ్యాణదుర్గం, శింగనమల,యాడికి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అంతేకాకుండా వీటితోపాటు ఉమ్మడి జిల్లా డీఐజీ కార్యాలయం జిల్లా కేంద్రంలో కెనాల్ సమీపంలో ఉంది. అలాగే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం రాంనగర్ లోనే అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పైన ఉంది. అన్ని కార్యాలయాల్లో దాదాపు 150కి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. అందులో మహిళ ఉద్యోగులు కూడా సగం మంది ఉన్నారు. అయితే అద్దె భవనాల్లో ఉన్న కార్యాలయాల్లో మౌలిక వసతులు లేకపోవడంతో ఉద్యోగులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇక మహిళా ఉద్యోగుల పరిస్థితి అయితే మరి ఘోరంగా ఉంది. మౌలి వసతులు కల్పించాలని ఉన్నతాధికారులకు చెబితే అవి అద్దె భవనాలు కావడంతో అద్దె యజమానులకు చెప్పి ఏర్పాటు చేయించుకోవాలని చెబుతున్నారని, భవనాల యజమానులను కూడా అడిగితే మీకు ఇష్టమైతే ఉండండి.. లేకపోతే ఖాళీ చేయండి అని తెగేసి చెబుతున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఈ అద్దె భవనాలకు ప్రభుత్వం ప్రతినెల లక్షలాది రూపాయలను అద్దె రూపంలో చెల్లిస్తుంది. ఇలా అద్దె చెల్లించే లక్షలాది రూపాయలతోనే సొంత భవనాలు నిర్మించుకోవచ్చు అని, అలా సొంత భవనాలు నిర్మిస్తే ఉద్యోగులకు అవసరమయ్యే మౌలిక వసతులు అన్ని ఏర్పాటు చేసుకోవచ్చు అని, ఆ విధంగా రాష్ట్ర ఉన్నతాధికారులు ఆలోచన చేయడం లేదు అని ఉద్యోగులు >> 4

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాయదుర్గం ఆగస్టు 9 ప్రభాతవార్త

పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని 31వ వార్డు పరిధిలో ఆదివారం నిర్వహించిన ´ఇంటింటికి తెలుగుదేశ్ం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, కుటుంబ స్థితిగతుల గురించి ప్రజలతో సంభాషించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం పట్టణంలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు´నేతన్న సేవల్కో పథకానికి అర్హత సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అర్హులైన చేనేత కార్మికులకు ఇటీవల ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సాయం మంజూరు చేశామని, సోమవారం వారి బ్యాంకు ఖాతాల్లో ఆ మొత్తం జమ కానుందని తెలిపారు. అర్హుల జాబితాలో తమ పేర్లు ఉండటంపై పలువురు చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా పేద, వృద్ధ, వితంతు, దివ్యాంగుల కుటుంబాలకు అండగా నిలిచేలా ప్రభుత్వం ప్రతి నెలా రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తోందన్నారు. ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లను అందించడం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదువుతున్న అర్హులైన ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. నలుగురు పిల్లలున్న ఒక వితంతు మహిళకు పింఛన్‌తో పాటు పిల్లల చదువుకు´తల్లికి వందనం ద్వారా ఆర్థిక సాయం అందడం వల్ల, ఆమె తన పిల్లలను గౌరవంగా చదివించుకునే అవకాశం కలుగుతోందన్నారు. పేద కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలుస్తూ, వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథానికి, సమర్థవంతమైన పరిపాలనకు నిదర్శనమన్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకుని వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న చంద్రబాబు నాయుడు ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు నాయుడు మరో 15 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణతో ఆయన ప్రజాసేవలో మరింత కాలం కొనసాగి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఎమ్మెల్యే కాలవ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, 31 వ వార్డు ఇంఛార్జి ఎల్లప్ప, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ, క్లస్టర్ ఇంఛార్జిలు పురుషోత్తం, ఇనాయత్,డబ్బిడి శివ, రావుత్ రాజశేకర్,జమీల్ ఖాన్, హరిజన ఆనంద్, నాగరాజు,బళ్లారి జ్యోతి, బేకరీ తిప్పేస్వమి,వేణు, చిదానంద,ఆటో వెంకటేశులు,ధనర్జున,నాయకుల తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.

"డీ"ఎస్సీపై మాటల తూటాలు..!

- మంత్రి సవితమ్మపై గోరంట్ల నడి బొడ్డున...ఉషశ్రీ సంచలన ఆరోపణలు
- డీఎస్సీ ర్యాలీలో....మంత్రి సవితమ్మనే టార్గెట్‌గా ఆరోపణలు
- కొందరు మా పార్టీలో పదవులు అనుభవించి...ఇప్పుడు నీ చెంత చేరి మీ పార్టీలో పెత్తనం చేస్తున్నారు
- మేము అధికారంలోకి రాగానే ఏ ఒక్కరిని వదలం..అలా అని ఏ ఒక్కరిని ఊరు వదలనీయం
- గోరంట్ల పట్టణంలో భారీ జన సమీకరణతో ర్యాలీ
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, చరణ్‌రెడ్డి

ర్యాలీ నిర్వహిస్తున్న మాజీ మంత్రి

గోరంట్ల, ఆగస్టు 9 ప్రభాతవార్త

గోరంట్ల పట్టణంలో ఆదివారం నిర్వహించిన డీఎస్సీ నిరసన కార్యక్రమంలో మంత్రి సవితమ్మనే టార్గెట్‌గా మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా డీఎస్సీపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం గోరంట్ల మండల కేంద్రంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆమె ర్యాలీని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అక్కడ ఏర్పాటు చేసిన పార్టీ ప్రచార రథంపై నుంచి ఆమె మాట్లాడుతూ సవిత సొంత ఆదాయం కోసం పాకులాడుతున్నావని, ఇసుక, మద్యం వ్యాపారం, పెట్రోల్ వ్యాపారాలతో పాటు అనేక అక్రమాలకు పాల్పడుతున్నావని, రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాగానే నీ అవినీతిపై విచారణ జరిపి ప్రజల ముందు దోషిగా నిలబెడతా అంటూ తీవ్ర స్థాయిలో మంత్రి సవితమ్మపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆరోపించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులను పొంది ఇప్పుడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏర్పడ్డాక సవితమ్మ చెంతకు కొంతమంది స్వార్థపరులు చేరారని ఇక్కడ టిడిపి శ్రేణులకు వెన్నుపోటు పొడిచే విధంగా పెత్తనం చెలా ఇస్తున్నారని మా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే తాటతీస్తానని ఉషశ్రీచరణ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. కర్ణాటక ప్రాంతం నుంచి అక్రమంగా పెట్రోల్, డీజిల్ రవాణా చేస్తోందని, ఇసుక మాఫియాలో వాటాలు ఉన్నాయని, మద్యం వ్యాపారంలో ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్ముతున్నారని ఇలా అనేక రకాలుగా ధనార్జన చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు అనుభవించి నేడు తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కొంతమంది వ్యక్తులు కృతజ్ఞత మరిచారని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు. గోరంట్ల మండలంలోని బెస్ట్ యూనివర్సిటీ యాజమాన్యాన్ని బెదిరించి యూనివర్సిటీ సొంత డబ్బుతో బస్సు షెల్టర్లు కట్టిస్తున్నారని వాటికి మంత్రి ఫోటోలు తగిలించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రజలను ఇబ్బంది పెడుతున్న టిడిపి నేతలు అప్పుడు ఊరు వదిలి వెళ్ళకుండా ఊర్లోనే ఉండాలని కోరుకుంటున్నానని ఆమె పేర్కొన్నారు. గోరంట్ల పట్టణంలోని సాదిక్ లాడ్జ్ వద్ద నుంచి ప్రధాన వీధుల మీదుగా పట్టణ చివర విజయ్‌కుమార్ పెట్రోల్ బంకు వరకు భారీ జన సమీకరణతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.

గజమాలతో సన్మానించిన... పులేరు పంచాయతీ నేతలు

ర్యాలీని ఉద్దేశించి ప్రసంగిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

డీఎస్సీ అక్రమాలపై గోరంట్లలో చేపట్టిన నిరసన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి ఉషశ్రీ చరణ్‌కు మండలంలోని పూలేరు పంచాయతీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జిల్లా ఉపాధ్యక్షులు రఘురాంరెడ్డి, గంపల రమణారెడ్డి, జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, బూదిలి శ్రీనివాస్‌రెడ్డి, పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి ఫక్రుద్దీన్, మాజీ జెడ్‌పిటిసి ఆర్.వెంకటరెడ్డి, రాణాప్రతాప్‌సింగ్, పులేరు సురేష్‌రెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, రాజారెడ్డి, బూదిలి మాజీ సర్పంచు అంజి, జీనంవాండ్లపల్లి సాయి, శ్రీనివాసులు, డ్రైవర్ నాగరాజు, మాజీ వార్డ్ మెంబర్ సుబహాన్, తోటాల ఆరిఫ్, అతావుల్లా, శిరగంవాండ్లపల్లి శివ, బాబావలి, టవునేపల్లి గంగాధర్, వెంకటరమణపల్లి సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పొగురూరు జాతీయ రహదారిపై

ఘోర రోడ్డు ప్రమాదం

- ఐచర్‌ను డీ కొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు
- పొగురూరు వంతెనపై నుండి కిందపడ్డ బస్సు ఐచర్
- తీవ్రంగా గాయపడ్డ బస్సు, ఐచర్ డ్రైవర్లు 20 మందికి స్వల్పగాయాలు
- తప్పిన పెనుప్రమాదం.. అతివేగమే ప్రమాదానికి కారణమా..?

పొగురూరు వంతెనపై నుండి కింద పడిపోయిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు, ఐచర్ వాహనం.

పామిడి, ఆగస్టు 09 ప్రభాతవార్త

పామిడి శివారు ప్రాంతం పొగురూరు జాతీయ రహదారిపై ఆదివారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలావున్నాయి.. హైదరాబాద్ నుండి బెంగుళూరు వైపుగా వేగంగా దూసుకెళ్తున్న ఏఆర్ 01 టి 8270 ప్రైవేట్ ట్రావెల్ బస్సు ముందు వెళ్తున్న టిఎన్ 70 ఏఎక్స్ 1235 ఐచర్‌ను డీ కొనటంతో అదుతప్పి

గాయపడ్డ వారిని వాహనం నుండి బయటకు తీస్తున్న పోలీసులు

వంతెనపై నుండి కింద పడటంతో రెండు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ప్రమాదంలో బస్సు, ఐచర్ డ్రైవర్లు తీవ్రంగా గాయపడగా బస్సులో ప్రయాణిస్తున్న 35 మందిలో 20 మంది స్వల్పగాయాలతో బయట పడటం పెను ప్రమాదం తప్పి ప్రాణాపాయం తప్పినట్లైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహకారంతో ధ్వంసమైన వాహనాల్లో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డ బస్సు డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ అజీజ్, ఐచర్ డ్రైవర్ శశికుమార్‌ను బస్సులోని ప్రయాణికులను బయటకు తీసి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్లను ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమం కావటం మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. వేకువజామున నిద్రమత్తులో మమ్మల్ని జరిగిన సంఘటన భయభ్రాంతులకు గురిచేసిందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సు అతివేగమే ప్రమాదానికి ప్రధాన కారణం అంటూ పొగురూరు వంతెన ప్రమాదాలకు కేంద్రంగా మారుతోందని ఇక్కడ అనేకమార్ల ప్రమాదాలు జరిగిన సంఘటనలే అందుకు నిదర్శనం అని స్థానికులు తెలియజేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించటానికి, వాహనాల వేగాన్ని అదుపులో ఉంచటానికి, డ్రైవర్లను అప్రమత్తం చేయటానకి ఉపయోగపడే ప్రమాద వేగ నియంత్రణ సూచికలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. ప్రమాదం కారణంగా జాతీయరహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడగా పోలీసులు సహాయక చర్యలు చేపట్టి వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అయితే ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఎవరెవరు వారు ఎక్కడికి ప్రయానిస్తున్నారో వివరాలు మా వద్ద లేవని జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రైవేట్ ట్రావెల్ బస్సు క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను బయటకు తీస్తున్న దృశ్యం

బ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా ఆదినారాయణ రావు

కొత్త అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

హాజరైన కులస్తులు

హిందూపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త

హిందూపురం తాలూకా బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా కొట్నూర్ జ్యోతి ఆదినారాయణ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక శ్రీ గాయత్రి దేవాలయం ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి ప్రాంతాలకు చెందిన బ్రాహ్మణులు వందలాదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత అధ్యక్షులు రంగారావు తన పదవికి రాజీనామా చేసినట్లు సభాముఖంగా తెలియచేశారు. తమ పదవీ కాలంలో బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి, బ్రాహ్మణుల సంక్షేమానికి ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం నూతన అధ్యక్షుని ఎన్నికపై చర్చించగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం మంచిదని కొందరు పెద్దలు సూచించారు. దీంతో సంఘం తాలూకా నూతన అధ్యక్షులుగా పట్టు పరిశ్రమ శాఖ రిటైర్డ్ అధికారి కొట్నూర్ జ్యోతి ఆదినారాయణ రావు పేరును ఆయా మండలాలు, పట్టణంకు చెందిన పలువురు ప్రతిపాదించగా మరికొందరు బలపరిచారు. దీంతో అందరి ఆమోదాన్ని తీసుకొని బ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులుగా జె.ఆదినారాయణరావు ఏకగ్రీవంగా ఎన్నికఅయినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రావుకు ఘనంగా సన్మానం చేశారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ.. సంఘం అభివృద్ధికి, బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్వి విజయకుమార్, కల్లూరు ఆదినారాయణ రావు, మంజునాథ్, కొటిపి నాగరాజు రావు, నాగేశ్వరావు, మురళి దేశాయ్, మారుతిరావు, బికే ప్రభాకర్ తదితరుల నాయకులు పాల్గొన్నారు.

హరితాంధ్ర ప్రదేశ్ లో భాగంగా మొక్కలు నాటిన యస్ఐ

మొక్కలు నాటుతున్న అధ్యక్షం

బ్రహ్మసముద్రం ఆగస్ట్ 9 ప్రభాతవార్త

హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం పచ్చదనాన్ని పెంచే ఉద్దేశంతో ప్రభుత్వ బాలుర వసతి గృహం ఆవరణలో బ్రహ్మ సముద్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో స్థానిక యస్ఐ సాయికుమార్ తమసిబ్బందితో కలసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ,సాయికుమార్ ఏయస్ఐ.పోలీస్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

సేవా పురస్కార గ్రహీతకు ఘన సన్మానం

అవార్డు గ్రహీతను సన్మానిస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 9 ప్రభాతవార్త

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయస్థాయిలో సేవా పురస్కారం పొందిన ఎద్దుల సూర్యనారాయణరెడ్డిని ఆదివారం గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక ఆర్అండ్బి అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ గాంధీజీ స్ఫూర్తిగా సూర్యనారాయణరెడ్డి స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. ఆయన చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర ప్రభుత్వం అత్యుత్తమ సేవా పురస్కారాన్ని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ చేతుల మీదుగా అందుకోవడం గుంతకల్లు నియోజకవర్గానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి మాజీ సర్పంచు హుస్సేన్పీరా, డిడిఆర్ ప్రాజెక్ట్ అంబాసిడర్ సరళ, సింగిల్ విండో మాజీ చైర్మన్ కరడికొండ సూరి, మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ వలిసాహెబ్, జెవివి మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ మేనేజర్ రాంబాబు, కిసాన్ మోర్చా బిజెపి రాయలసీమ అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ రమణ, షిరిడిసాయి సేవా సమితి కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, మల్లికార్జున, రమేష్బాబు, మాబు, తదితరులు పాల్గొన్నారు.

కంబదూరులో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజు

కంబదూరు, ఆగస్టు 9, ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ సూచనల మేరకు మండల అధ్యక్షుడు కావేటి రాము ఆధ్వర్యంలో ఆదివారం కంబదూరు మల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.సమావేశానికి మండల ఇన్చార్జ్, జిల్లా ఉపాధ్యక్షుడు ముప్పూరి దేవరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలబండ్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకలాపాలను విస్తరించి, క్షేత్రస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేయాలని అన్నారు.అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.అనంతరం బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన మంజునాథ్, నరేష్లను పార్టీ నాయకులు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు గంగాధర, మారెన్న, ఒంటారెడ్డిపల్లి తిమ్మారెడ్డి, టీచర్ కిష్టప్ప, ఆదినారాయణ, తిమ్మాపురం రవి, చాకలి రామ్మోహన్, రామలింగప్ప, ఏటిగడ్డ మధు, గంగప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

చిలమత్తూరు, ఆగస్టు 9 ప్రభాతవార్త

బూత్ స్థాయిలో భారతీయ జనతాపార్టీ బలోపేతానికి కార్యకర్తలుకృషిచేయాలని బిజెపి నాయ కులు పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ సూచనల మేరకు చిలమత్తూరు మండల అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం సంస్థాగత పట్టణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బిజెపిరాష్ట్రనాయకులు చిలమత్తూరు మండలఇన్చార్జ్ రమేష్రెడ్డి, భారతీయజనతాయువమోర్చా జిల్లా అధ్యక్షులు బిల్లు కుల్లాయప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ఐఆర్ అసెంబ్లీ ఇన్చార్జ్ రవితేజరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలతోచర్చించి బూత్స్థాయిలో పార్టీనిబలోపేతం చేయాల ని పిలుపునిచ్చారు. ఎవరికి ఎటువంటిసమస్యవచ్చినా పార్టీదృష్టికి తీసుకురా వాలన్నారు. సమిష్టిగా కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని బలోపేతంచేస్తూ బిజెపిప్రభావం స్థానిక సంస్థల ఎన్నికల్లో చూపించాలన్నారు. అనంతరం నూతనంగా మోర్చాల మండల అధ్యక్షులను నియమించారు. కిసాన్మోర్చా ఓబీసీమోర్చా మండల అధ్యక్షులుగా వి.వెంకటరమణ, యువ మోర్చా మండల అధ్యక్షునిగా రాఘవేంద్రను నియమించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాచర్ల హరీష్, నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు జయకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి డి.వెంకట్, వినయ్, మండల ఉపాధ్యక్షులు వి.నాగమణి, వి.నాగరాజు, డి.నురేంద్ర, జి.గోవిందప్ప, లక్ష్మీనారాయణప్ప, రామ్మోహన్రెడ్డి, హంపన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలు

మహేష్ బాబు అభిమానులు కేక్ ను కట్ చేస్తున్నదృశ్యం

శెట్టూరు, ఆగస్టు 09 ప్రభాతవార్త

మండల కేంద్రం లో టాలీవుడ్ సూపర్స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలను అభిమానుసంఘం అధ్యక్షులు వెట్టి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మహేష్ బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి అభిమానులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల సందడితో శెట్టూరు మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. మహేష్ బాబు మరిన్ని విజయాలు సాధించి, తెలుగు సినీ పరిశ్రమలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అభిమానులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మహేష్ బాబు అభిమానులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావేదికలో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు

కళ్యాణదుర్గం, ఆగస్టు 9, ప్రభాతవార్త:

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రజావేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకలవ్యుడు, సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆదివాసీ సమాజ అభ్యున్నతికి వారు చేసిన సేవలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు చౌలం మల్లికార్జున, పట్టణ కన్వీనర్ మాదినేని మురళి, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధనునాయక్, అనంతపురం టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి కొలిమి షామీర్, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లిపల్లి నారాయణ, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వాలే నాయక్, ప్రధాన కార్యదర్శి రాము నాయక్, వెంకటేష్ నాయక్, రాములు నాయక్, నాథే నాయక్, చంద్ర నాయక్, షేక్యా నాయక్, మునీర్ ఖాన్, జిలాన్, శీన నాగరాజు, వెంకీ, మల్లేష్, మణితేజ తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకతతోనే మెగా డీఎస్సీ

- డీఎస్సీపై వైఎస్సార్సీపీ దుష్ప్రచారం
- టీడీపీ జిల్లా కార్యదర్శి వడ్డే హనుమయ్య

వడ్డే హనుమయ్య

హిందూపురం టౌన్ ఆగస్టు 09 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ను విడుదల చేసిందని, మెగాడీఎస్సీ 2025 ఎంపిక ప్రక్రియలో ఎటువంటి సిఫార్సులు లేకుండా అత్యంత పారదర్శకంగా జరిగిందని సత్యసాయి జిల్లా తెలుగు దేశంపార్టీ జిల్లాకార్యదర్శి వడ్డే హనుమయ్య తెలిపారు. తెలుగుదేశంపార్టీ సత్యసాయి జిల్లాకార్యదర్శి వడ్డే హనుమయ్య ప్రభాతవార్తతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైఎస్సార్సీపీ పాలనలో డీఎస్సీ జాడ లేక నిరుద్యోగులు తీవ్ర వయస్సు మీరిపోయి నష్టపోయారని, నేడు కూటమి ప్రభుత్వంఉద్యోగాలు భర్తీచేస్తుంటే ఓర్వలేకవైఎస్సార్సీపీ నాయకులు బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రతిపక్షాల మాయమాటలను, సోషల్ మీడియాలో జరిగే తప్పుడు ప్రచారాలను నమ్మి నిరుద్యోగులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం పూర్తిగా అభ్యర్థుల ప్రతిభకే పెద్దపీట వేస్తోందని భరోసానిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఎంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు అండగా నిలుస్తూ ఉద్యోగఅవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. దీనికి ఉదాహరణ తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలోకి వచ్చాక అనంతపురం ఉమ్మడి జిల్లాలో పెనుగొండ వద్ద కియా పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సృష్టించినచరిత్ర అని గర్వంగా చెప్పవచ్చని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకే వైఎస్ఆర్సిపి కుట్ర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. వైయస్సార్సీపి అన్ని హత్య రాజకీయాలని ఫ్యాక్షన్నేపథ్యంలో పుట్టిన పార్టీకి సంక్షేమ అభివృద్ధి అర్థాలు కూడా తెలియని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండున్నర సంవత్సరాల కాలంలో దేశంతో పాటు రాష్ట్రంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఎంతో అభివృద్ధి జరిగిందని అన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేకే వైఎస్ఆర్సిపి కూటమి ప్రభుత్వంపై బురదజల్లుతోందని రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్సిపి చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొడుతున్నారని అన్నారు.

చెరువుల్లో సామూహిక పశుగ్రాసం పెంపకం

- 30 ఎకరాల్లో సాగు చేపట్టిన 25 మంది రైతులు
- ప్రారంభించిన ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య

లేపాక్షి, ఆగస్టు 9 ప్రభాతవార్త

గడ్డి విత్తనాలు చల్లుతున్న దృశ్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిఏ వీరయ్య

లేపాక్షి మండలం పులమతి గ్రామ పరిధిలోని చెరువుల్లో ఆదివారం సామూహిక పశుగ్రాసం పెంపకం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు 25 మంది రైతులు 30 ఎకరాల విస్తీర్ణంలో పశుగ్రాసం సాగు చేపట్టారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాల్లోనూ పశుగ్రాసం పెంపకానికి అనువైన చెరువులను త్వరితగతిన గుర్తించి, గరిష్ఠ సంఖ్యలో రైతులు లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఉపాధి పిడి విజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఈ పథకం కింద ఇద్దరు నుంచి ఐదుగురు రైతులు కలిసి ఎకరా నుంచి 5 ఎకరాల వరకు సామూహికంగా బహువార్షిక పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. తద్వారా ఎకరానికి దాదాపు 56 వేల రూపాయల విలువైన పశుగ్రాసాన్ని ఉత్పత్తి చేసుకోవచ్చని వివరించారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బ్రహ్మవేద మాట్లాడుతూ చెరువుల్లో సామూహిక పశుగ్రాసం పెంపకానికి ఉచితంగా గడ్డి జొన్నలు సరఫరా చేస్తామని అలాగే 75 శాతం సబ్సిడీతో పశుగ్రాసం పెంచుకొనుటకు అన్ని పశు వైద్యశాలల్లో గడ్డి జొన్నలు అందుబాటులో ఉంచామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం డివిజన్ పశుసంవర్ధక శాఖ అధికారి పెంచలయ్య, ఏపీడీ శివానందనాయక్, పరిగి ఏడీ డాక్టర్ సోమనాథ్, వైద్యాధికారులు కిషోర్, జయశ్రీ, సుబ్బరాయుడు, నీరజ, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, జిల్లా ఉపాధ్యక్షులు మారుతీప్రసాద్, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు నరసింహప్ప, అశ్వత్థనారాయణ, జయకృష్ణారెడ్డి, ఎంపిటిసి గంగాధర్, నాగరాజు, సతీష్, మూర్తి, రామాంజనేయులు, రమణ, శివానంద, శ్రీనివాసులు, వెంకటరమణ, తదితర నాయకులు అధికారులు, పెద్దఎత్తున రైతులు పాల్గొన్నారు.

సాగునీటి వనరులను పూర్తిగా వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలం

- హెచ్ఎల్సీ ద్వారా 4వేల క్యూసెక్కుల నీరు తెచ్చుకునే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం - హెచ్ఎల్సీ, జీబీసీ కాలువల పరిశీలనలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి

నింబగల్లు గ్రామంవద్ద శిథిలావస్థలో ఉన్న హెచ్ఎల్సీ కాలువను పరిశీలిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి తదితరులు

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

నిత్యం కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న అనంతపురం జిల్లాకు అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమవుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.నారాయణస్వామి విమర్శించారు. ఉరవకొండ మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్ద ఆదివారం ఉదయం హెచ్ఎల్సీ, జీబీసీ కాలువలను ఆయన పార్టీ ఇతర నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పి.నారాయణస్వామి మాట్లాడుతూ హెచ్ఎల్సీ, జీబీసీ కాలువలను ఆధునీకరించడంలో జరుగుతున్న జాప్యం రైతుల ప్రయోజనాలను దెబ్బతీస్తోందన్నారు. హెచ్ఎల్సీ ఆధునీకరణ పనులు కర్నాటక పరిధిలో పూర్తి అయినా ఆంధ్రప్రదేశ్ పరిధిలో మాత్రం చేపట్టకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. హెచ్ఎల్సీను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తే దాదాపు 4వేల క్యూసెక్కుల నీటిని తెచ్చుకొని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. కాలువ సామర్థ్యాన్ని పెంచడంతోపాటు రెగ్యూలేటర్లు, పిల్లకాలువలు, ఇతరత్రా కట్టడాలకు మరమ్మతులు చేపడితే నీటి వృధాను అరికట్టి ఆయకట్టు చివరి భూములను సైతం సాగునీటిని అందించవచ్చన్నారు. ప్రస్తుతం తుంగభద్రద్యాంకు వరద ఉద్ధృతి కొనసాగుతున్న నేపథ్యంలో హెచ్ఎల్సీ, జీబీసీ ఆయకట్టుకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువ ద్వారా 6,300క్యూసెక్కుల నీటినితీసుకురావాలని, ఉరవకొండ నియోజకవర్గంలో సామూహిక బిందుసేద్యం ప్రాజెక్టును పూర్తి చేసి 50వేల ఎకరాలకు సాగునీటి అందించాలని కోరారు. వర్షాభావ పరిస్థితులతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు తగిన ఉపశమన చర్యలు చేపట్టాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువల ఆధునీకరణపై ఇదే తరహా నిర్లక్ష్యం కొనసాగిస్తే రైతులను కలుపుకొని సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేపడుతామని పి.నారాయణస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జె.మల్లికార్జున, నాయకులు సుల్తాన్, నాగేంద్ర, బసవరాజు, హసేన్భాష, గన్నె మల్లేసి, ప్రజా నాట్యమండలి నాయకులు కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ మహిళా కండక్టర్పై దాడి..

విధులకు ఆటంకం కలిగించి.. అసభ్య పదజాలంతో దూషించి చేయిచేసుకున్న వ్యక్తిపై ఫిర్యాదు

కంబదూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త

విధుల్లో ఉన్న ఆర్టీసీ మహిళా కండక్టర్ పై ఓ వ్యక్తి దాడి చేసిన ఘటన కంబదూరు మండలంలోని మర్రిమాకులపల్లివద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనపై బాధితురాలు కంబదూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోకు చెందిన కండక్టర్ లక్ష్మీదేవి శుక్రవారం బస్సు విధుల్లో ఉండగా.కళ్యాణదుర్గం నుంచి మర్రిమాకులపల్లి మీదుగా కుందుర్పి మండలంలోని కరిగానిపల్లి, ఎనుములదొడ్డి గ్రామాలకు బస్సు వెళ్తోంది. మర్రి మాకులపల్లి వద్ద కొందరు పిల్లలు బస్సు రాకపోకలకు అడ్డుగా ఉండడంతో వారిని పక్కకు వెళ్లాలని కండక్టర్ సూచించినట్లు తెలిపారు.దీంతో పిల్లల తండ్రి మూర్తి ఆగ్రహంతో కండక్టర్ తో వాగ్వాదానికి దిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. మాటామాటా పెరగడంతో మూర్తి తనను అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు చెంపపై చేయి చేసుకున్నాడని కండక్టర్ ఆరోపించారు. ఈ ఘటనతో కొద్దిసేపు బస్సులో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం ఆర్టీసీ డీఎం మాధవి కంబదూరు పోలీస్స్టేషన్కు వెళ్లి కండక్టర్ లక్ష్మీదేవికి మద్దతుగా నిలిచారు. విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగిపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.కండక్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కంబదూరు ఎస్సై లోకేశ్ తెలిపారు.

మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కేశారు

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి

కనేకల్ ఆగస్టు 09 ప్రభాతవార్త

సిపిఐ జిల్లా సమితి పిలుపుమేరకు కనేకల్ పట్టణంలోని సిపిఐ మండల కార్యదర్శి గోస్ పీర్ అధ్యక్షత న బస్టాండ్ కూడలి వద్ద ఆదివారం రైతు,రైతు కూలీల, కార్మికుల, మహిళల, యువకులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం మార్పు కోసం జీపు జాత ప్రారంభించామని జిల్లా సిపిఐ నాయకులు కార్యదర్శి నారాయణ స్వామి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ 12 సంవత్సరాలు బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని , వారి విధి విధానాలను ఎండగట్టాలని ప్రజా వ్యతిరేక విధానాలను మార్చుకోని ప్రజలకు అనుకూలంగా అమలు చేయాలని అదేవిధంగా సెప్టెంబర్ ఒకటిన చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీ మహానగరంలో రామ్ లీలా మైదానంలో లక్షలాదిమంది రైతులను, రైతు కూలీలను, కార్మికులను మహిళలను యువకులను సమీకరించి వారి సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన సభను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్రవ్యాప్తంగా చలో ఢిల్లీ కార్యక్రమానికి ప్రజలందరూ కదలి రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవోల్బణం, విస్తరిస్తున్న అసమానతలు, బలహీన పడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుచించుకుపోతున్న ప్రజాస్వామ్యం మరియు పెరుగుతున్న సామాజిక ఉద్రిక్తతలను ఎదుర్కొంటుంది. అయినప్పటికీ మోడీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానం కావాలని కోరినప్పుడల్లా, ఈ ఈ చర్చను ఇతర అంశాల వైపుకు మళ్ళిస్తున్నారని, పేర్కొంటూ సామాన్య పౌరుల రోజువారి సమస్యలను పరిష్కరించడానికి బదులుగా బిజెపి ఆర్ఎస్ఎస్ పదే పదే మతపరమైన వివాదాల వైపు మొగ్గు చూపుతున్నాయని తప్పించుకోవడానికి మతాన్ని వాడుకుంటున్నారని అలాగే కూటమి ప్రభుత్వం వారి పరిపాలనలో కూడా అక్రమాలు దౌర్జన్యాలు జరుగుతున్నాయని వారు వచ్చినప్పటినుండి రైతులకు వానలు లేక కరువు తాండవిస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక కూలివలసలుగా పరాయి రాష్ట్రానికి వెళుతున్నారని చెప్పారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి, జిల్లా కార్య వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప, ఏపీ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి,రాయదుర్గం సిపిఐ నాయకులు నాగార్జున, రైతు సంఘం తిప్పేస్వామి,కనేకల్ మండలం గౌస్ పీరు,బషీరు,ముళ్ల సర్మన్ వలి,మహిళా కార్యదర్శి అబిదాబి, సలీమా, పద్మ,శర్మిష్ఠ మరియు ఏఐఎఫ్ జిల్లా అధ్యక్షులు కోట్రేష్, కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న బీబీ జైనబ్బీ దర్గా

-12న 'గంధం', 13న 'ఉరుసు', 14న 'జియారత్' -సర్వాంగ సుందరంగా ముస్తాబైన అమ్మవారి దర్గా -రెండు రోజులపాటు కొనసాగనున్న ఖవ్వాలి పోటీలు

ఉరవకొండలోని బీబీ జైనబ్బీ దర్గా (ఫైల్ఫోటో)

బీబీ జైనబ్బీ అమ్మవారి సమాధి దృశ్యం

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న ఉరవకొండ పట్టణంలో వెలసిన పాక్దామన్ హజ్రత్ స

రోడ్లకు ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ చెత్త

చెత్త తొలగింపు పై పంచాయతీ అధికారులు దృష్టి పెట్టాలి

సిండికేట్ నగర్ సమీపంలోని మెయిన్ రోడ్డు పక్కన ఉన్న చెత్త

అనంతపురం రూరల్, ఆగస్టు 09 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ నుంచి నగరానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ చెత్త పేరుకుపోయి దిబ్బలగా ఉండిపోయాయి. వీటి తొలగింపు పై పంచాయతీ అభివృద్ధి అధికారి చర్యలు తీసుకోవాలని ప్రజలు,వాహనదారులు కోరారు. రోడ్డుపై ఉన్న చెత్తను శుభ్రం చేయాలని పంచాయతీరాజ్ శాఖ చట్టంలో ఉన్న వాటిని పంచాయతీ అభివృద్ధి అధికారి గాలికి వదిలేసి అక్కడక్కడ చెత్తను కాల్చి వేయించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ ప్రజలనుంచి తడి పొడి చెత్తను సేకరించి సేకరించిన చెత్తను చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రానికి తరలించి వాటిని ఉడివిడి చేసే వర్మి ఎరువును తయారు చేయాలని అధికారులకు తెలిపిన ఇక్కడ మాత్రం మెయిన్ రోడ్డుపై వేసిన చెత్తను తొలగించకుండా వాటిని అక్కడే కాల్చి వేయిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. కావున మండల అధికారులు రాచనపల్లి పంచాయతీలో పర్యటించి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను పరిశీలించి వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

విశాలాంధ్ర మాజీ మేనేజర్, ప్రముఖ ప్రచురణ కర్త

కామ్రేడ్ పి.రాజేశ్వరరావు మృతికి అరసం సంతాపం

మాట్లాడుతున్న అరసం నేత రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

సంతాపం తెలియజేస్తున్న అరసం నేతలు (ఇన్‌సెట్‌లో పి.రాజేశ్వరరావు)

విశాలాంధ్ర ప్రచురణాలయం మాజీ మేనేజర్, విశిష్ట ప్రచురణ కర్త అవార్డు గ్రహీత, అరసం నేత కామ్రేడ్ పి.రాజేశ్వరరావు మృతి దిగ్భ్రాంతి కలిగించిందని అరసం రాష్ట్ర అధ్యక్షులు రాచపాళెం చంద్రశేఖరరెడ్డి, కార్యదర్శులు ఏ.ఏం.ఆర్ ఆనంద్, కె.శరత్ చంద్ర, జ్యోతిశ్రీ పేర్కొన్నారు. అనంతపురంలో జరుగుతున్న అరసం సాహిత్య విమర్శ పాఠశాలలో పి.రాజేశ్వరరావుకు నివాళి అర్పించారు. తమతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉన్న మిత్రుడిని కోల్పోయామని వారు పేర్కొన్నారు. సభలో విరసం నేత, వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్ వేణుగోపాల్, విశాలాంధ్ర మాజీ మేనేజర్ బి.ఈశ్వర్ రెడ్డి, ప్రముఖ విమర్శకులు తూముచర్ల రాజారామ్, జయరామ్, కె.నాగేశ్వరాచారి, ఈరన్న, తన్నీరు నాగేంద్ర, గుత్తా హరి సర్వోత్తమ నాయుడు, పలువురు సాహితీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.

నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 9 ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 ,30 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా , తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. అలాగే సోలార్ ప్యాంటును పరిశీలించారు. సర్కిల్ స్థాయిలోనూ డయల్ యువర్ ఎస్ఈ డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమంతో పాటు సర్కిల్ స్థాయిలో కూడా ప్రతి సోమవారం ఉదయం 8:30 నుంచి 9:30 వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిఎండి తెలిపారు.వినియోగదారులు అనంతపురం: 9154790350 ,శ్రీసత్యసాయి జిల్లా 9963707847 నంబర్లకు కాల్ చేయవచ్చునని తెలియజేశారు.ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

చైన్ స్నాచింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక బృందాలు

దర్యాప్తు చేస్తున్న సీఐ మస్తాన్, ఎస్సై గోపి

అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 9 ప్రభాతవార్త

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరిగిన రెండు చైన్ స్నాచింగ్ ఘటనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేసేందుకు ముమ్మరంగా దర్యాప్తు చేపడుతున్నారు. శనివారం సోమనాథ్ నగర్‌లో వృద్ధ మహిళ మెడలోని సుమారు 6.5 తులాల బంగారు గొలుసును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి బలవంతంగా లాక్కెళ్లారు. అదే రోజు టీచర్స్ కాలనీ, రుద్రంపేట పంచాయతీ పరిధిలో ఇంటి ముందు కూర్చున్న మరో వృద్ధ మహిళ మెడలోని సుమారు 2 తులాల బంగారు గొలుసును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి అపహరించుకుని పరారయ్యారు. ఈ రెండు ఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీఐ ఆధ్వర్యంలో ఒక బృందం, ఎస్ఐ కె. గోపి ఆధ్వర్యంలో ఒక బృందం, ఎస్ఐ ఎం. గాయత్రి ఆధ్వర్యంలో మరో బృందం ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. అలాగే టోల్ గేట్లు, ప్రధాన జంక్షన్లు, రహదారులు, ఇతర ముఖ్య ప్రదేశాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ నిందితుల ఆచూకీ కోసం విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. చైన్ స్నాచింగ్ ఘటనలకు పాల్పడే నిందితులను గుర్తించి, బాధితుల బంగారు ఆభరణాలను రికవరీ చేసేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

- వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్

కేక్ కటింగ్ నిర్వహిస్తున్న వైసిపి నేతలు

అనంతపురం సిటీ, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని వైసిపి ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైసిపి కార్యాలయంలో ఎస్టీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏక లవ్యుడు, అల్లూరి సీతారామరాజు, సంత్‌సేవాలాల్, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రకృతితో మమేకమై జీవిస్తూ తరతరాలుగా సాంప్రదాయాలను ఆదివాసీయులు కాపాడుకుంటూ వస్తున్నారని పేర్కొన్నారు. ఆదివాసీయుల అభివృద్ధి, సంక్షేమం కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో కృషి చేశారని కొనియాడారు. ఎస్టీలకు ఉప ముఖ్యమంత్రి పదవి అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. నేడు కూటమి ప్రభుత్వం ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, వైసిపి రాష్ట్ర బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, నగరాధ్యక్షులు చింత సోమశేఖర్‌రెడ్డి, మాజీ టిటిడి బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశంకర్‌నాయక్, రామకృష్ణనాయక్, మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఎద్దుల అమర్‌నాథ్‌రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్‌నాయక్, నగర అధ్యక్షులు గుజ్జల శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజునాయక్, నాయకులు ఆదినాయక్, హనుమంతునాయక్, లక్ష్మానాయక్, మురళీనాయక్, జివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, మాజీ కార్పోరేటర్ షేకర్ బాబు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

అనంతపురం క్రైమ్ ఆగస్టు 9 ప్రభాతవార్త

మొక్కలు నాటుతున్న పోలీసు అధికారులు, సిబ్బంది

విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం భారీ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీసు స్టేషన్లలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. వివిధ పోలీసు స్టేషన్ల ఆవరణలు, పరిసర ప్రాంతాల్లో నీడనిచ్చేవి, ఫలాలనిచ్చే మొక్కలను నాటి, వాటికి నీళ్లు పోశారు. "ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ హరిత హారం కార్యక్రమం పోలీస్ స్టేషన్లకు నూతన శోభను ఇస్తుందని ఆయా పోలీసు అధికారులు తెలియజేశారు. ఆయా కార్యక్రమాలలో జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కోటంకలో సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

గార్లదిన్నె, ఆగస్టు 09,ప్రభాతవార్త

గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్య స్వామివారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు వైద్యం రామాచార్యులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయండి

- రాష్ట్ర కమిటీ సభ్యులు సాకె భాస్కర్

మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యులు సాకె భాస్కర్.

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

27న జరిగే చెకుముకి సైన్స్ సంబరాలు-2026ను జయప్రదం చేయాలని జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు సాకే భాస్కర్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగమేష్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో జరిగిన జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గత నాలుగు దశాబ్దాలుగా విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో విద్యాసంస్థల కేంద్రంగా జెవివి పనిచేస్తుందని అన్నారు. చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహణ వల్ల విద్యార్థులలో సృజనాత్మకత, సైన్స్ పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో 4లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని మన జిల్లాలో కూడా అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనిలా కృషిచేసి విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఉన్నత పాఠశాల స్థాయిలో 8, 9, 10 తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చని జిల్లాలోని 30 మండలాలలో చెకుముకి సంబరాలను నిర్వహించాలనే లక్ష్యంతో సభ్యులు కృషి చేయాలని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. నాలుగు స్థాయిలో సైన్స్ సంబరాలు నిర్వహణ ఉంటుందని ఇందులో పాఠశాల, మండల స్థాయి, జిల్లా స్థాయి, చివరగా రాష్ట్రస్థాయితో ఈ కార్యక్రమం ముగుస్తుందని ఆయన తెలిపారు. కావున హైస్కూల్లో చదివే ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో పాల్గొనేలా మనమంతా కృషి చేయాలని ఆయన సభ్యులకు తెలియజేశారు.జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.గాంగీ నాయక్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎస్.మహమ్మద్ జిలాన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు నాగరత్నమ్మ, శశికళ శివానంద, జగదీష్, తిప్పేస్వామి, తిరుపాల్, ప్రసాద్ రెడ్డి రామిరెడ్డి, రామకృష్ణ, లక్ష్మినారాయణ, రాజన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జెఎసి సభ్యులు

ఎమ్మెల్యేకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జెఎసి సభ్యులు కలిసి తమ డిమాండ్ల పరిష్కారం కోసం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సమస్య అని రానున్న అసెంబ్లీ సమావేశాల్లో తప్పకుండా ప్రస్తావిస్తామని, ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తానని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ జెఎసి చైర్మన్ దిన్నె శరత్ బాబు, కో చైర్మన్ టి.వెంకట నారాయణ, కన్వీనర్ పి.లావణ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.హేమలత, వెంకటేష్ నాయక్, ఏపి బిసి ఏఎన్ఎ ప్రెసిడెంట్ కె.శ్రీదేవి, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ పి.అరుణ జ్యోతి, జాయింట్ సెక్రెటరీ వి.హేమలత, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బి.పద్మ, డి.సాదక్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీవితాలో చెలగాటం ఆడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బిసి నాగేంద్ర

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి సంవత్సరం డిఎస్సీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారని, డిఎస్సీ అంటే చంద్రబాబు నాయుడు.. చంద్రబాబునాయుడు అంటే డిఎస్సీ అన్న విషయం రాష్ట్ర ప్రజా నీకానికి అందరికీ తెలుసని టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి బిసి నాగేంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ గత ప్రభుత్వంలో ఏటా డిఎస్సీ జాబ్ క్యాలెండర్ అని చెప్పి యువతను మోసం చేశారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 150 రోజుల్లో మెగా డిఎస్సీ విడుదల చేసి నియామకాలు పూర్తి చేస్తే కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఓర్వలేక ఈ విధంగా బురద చల్లడం వైఎస్ఆర్‌సిపికి అలవాటుగా మారిందనా న్నారు. ఈ ప్రభుత్వంలో ఉపాధ్యాయులను అవమాన పరిచిన విషయం మరిచి పోయారా అని, ఉపాధ్యాయులు అంటే చులకనగా చూడటం మంచి పద్ధతి కాదన్నారు. ఉపాధ్యాయులను తక్కువ చేసి మాట్లాడితే యువత తగిన గుణపాఠాన్ని చెబుతారని హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ఆదివారం భగవాన్ శ్రీ సత్యసాయి ఆర్గనైజేషన్ వైద్య విభాగం అనంతపురం సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నట్లు ఖాజీ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి శైలజా, ఆర్.వెంకటరమణారెడ్డిలు పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు వచ్చిన ప్రజలందరికీ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేయించుకున్న వారికి అన్నదానం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డా.కె.సతీష్‌కుమార్, సమితి సభ్యులు జిల్లా అధ్యక్షులురామచంద్రమూర్తి, కన్వీనర్ నరసింహప్పలు పాల్గొన్నారు.

ఆలయ విరాళాల గోల్ మాల్

రికవరీ పై దృష్టి పెట్టిన కమిటీ సభ్యులు.

అనంతపురం రూరల్, ఆగస్టు 09 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం ఏ నారాయణపురం గ్రామపంచాయతీ తపోవనములోని శివాలయంలో జరిగిన విరాళాల గోల్ మాల్ రికవరీ పై ఆలయ కమిటీ దృష్టి సారించి రికవరీ చేస్తున్నారు. ఆంజనేయ స్వామి గుడి కమిటీ దిగిపోతూ 2.50 లక్షలు ఆలయ కమిటీ కమిటీ సభ్యుడి అకౌంట్‌కు డిపాజిట్ చేయడం జరిగింది. వాటిని తెలియదు. ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం తర్వాతభక్తాదులుఆంజనేయస్వామికి వెండి ఆభరణాలు దాదాపు 7 కేజీలు విరాళంగా అందజేశారు ఆ నిధులు ఏమైనాయో నేటికీ చెప్పడం లేదు. ఒక ఎల్ఐసి ఉద్యోగి అర కిలో వెండి బిస్కెట్ శివాలయం ఆభరణాల కోసం విరాళంగా ఇస్తే నేటికీ మూడేళ్లు పూర్తి కావస్తున్న ఆ వెండి వివరాలు చెప్పడం లేదు. స్వామిచిన్మయానంద 1974 సంవత్సరంలో శివాలయం నిర్మాణం చేస్తూ ఆయన స్వస్థలతో ప్రతిష్ట చేసిన శివలింగాన్ని ఆలయ పునరుద్ధరణ పేరుతో ఆలయం మెట్ల కింద ప్రతిష్టించి కాశీ నుండి తెచ్చిన కొత్త శివలింగాన్ని గర్భాలయంలో ప్రతిష్టించి గురువు స్వామి చిన్మాయానంద ఆశయాలకు తూట్లు పొడిచిన బ్రహ్మచారి స్వామి విధాత్మానంద. ఆలయ నిర్మాణం కోసం చిన్న మిషన్ కోటి 14 లక్షలు నిధులు మంజూరు చేయగా భక్తుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసి నేటికీ ఆ నిధులు సంబంధించిన లెక్కచారం ఆడిటింగ్ వివరాలు బహిర్గతం చేయడం లేదు అందులో పెద్ద ఎత్తున నిధులు దుర్వినియోగం అయింది. విజయవాడకు చెందినస్వామిఅనంతపురం బ్రహ్మచారిగా వచ్చి చేరినప్పుడు సింగిల్ ఎంపీ లేకుండా ఒట్టి చేతులతో వచ్చాడు ఈరోజు ఆదరణ వెంచర్ జిల్లాలో కోటి 50 లక్షలు వెచ్చించి ప్లాటు కొనుగోలు చేశాడు 20 లక్షలు హెచ్చించి కారు కొనుగోలు చేశాడు. ఊటిన్నర లక్ష రూపాయలు వెచ్చించి ఒక బైక్ కొనుగోలు చేశాడు. సంవత్సరానికి నాలుగు ఐదు టూర్లు పుణ్యక్షేత్రాల పేరుతో ఎక్కితే ఫ్లైట్ దిగితే ఫ్లైట్ లగ్జరీ స్వామిగా తపవంలో పేరు పొందాడు. ఆలయ కమిటీలో అందర్నీ నగరంలోని ప్రాంతాలు చెందిన వ్యక్తులను కమిటీ సభ్యులుగా నియమించి తన అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా ఇష్టానుసారం నిధులను దుర్యోగం చేస్తున్నాడు.

గుమ్మేపల్లిలో ఇంటింటికీ టిడిపి

ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో 53వ బూతులో ఇంటింటికీ టిడిపి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్-3 ఇన్‌చార్జ్ ముంతా నరేష్, డేగల శ్రీనివాసులు, డేగల లక్ష్మయ్య, కోయగూర పెద్దన్న, డేగల హరీష్, వడ్డే రామాంజినేయులు, బండి ఎరిస్వామి, కురుబ ఓబుళపతి, మల్లికార్జున, శ్రీనివాసులు, పెద్ద ఓబయ్య, కృష్ణయ్య, రమణ, శివయ్య, నల్లప్ప, బెస్త రంగయ్య, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజన అభివృద్ధి కోసం పాటుపడుతున్న సాకే వీరాంజనేయులకు సన్మానం

అనంతపురం రూరల్, ఆగస్టు 09 ప్రభాతవార్త

సాకే వీరాంజనేయులు సన్మానిస్తున్న దృశ్యం

తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు సాకే గోవిందు ఆధ్వర్యంలో అనంతపురం బస్టాండ్ నుంచి గుత్తి రోడ్డు కి వెళ్లే ప్రధాన కూడలి సర్కిల్ లో శ్రీశ్రీ మహారాజ్ ఏకలవ్య విగ్రహా విష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎరుకుల కులస్తులు సంఘాల నాయకులు ప్రజలు గిరిజన సోదర సోదరీమణులందరూ పాల్గొని విజయవంతంగా జరిపారు. అంగరంగ వైభవంగా అనంతపురం గిరిజన భవనంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప.ఈకార్యక్రమంలో సాకే వీరాంజనేయులు పాల్గొని గిరిజనులు కోసం పోరాడి ప్రాణ త్యాగాలు చేసిన వీరుల చిత్రపటాలకు టెంకాయకొట్టిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.గిరిజనుల కోసం పాటుపడుతున్న సాకే వీరాంజనేయులు ని ఘనంగా సన్మానించిన ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వెంకటప్ప, గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్, రావు, ఉమామహేశ్వరి, మహేష్ నాయక్ తదితరులు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే వీరాంజనేయులు మాట్లాడుతూఎన్నో తెగలు కళలు సాంప్రదాయాలు కట్టుబాట్లు ఆచారాలు ఉన్నటువంటి తెగ ఎన్నో వేల భాషలు మాట్లాడిగలిగి తెగ ఆదివాసితెగ వీటన్నింటినీకాపాడుకోవాలని తెలియజేశారు.ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ఆదివాసి హక్కులను కాపాడడం కోసం పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి వారు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్నినిర్వహించారు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని గిరిజనులు స్థితిగతులు గురించి చర్చించుకోవాలని తెలియజేశారు.ముఖ్యంగా ప్రభుత్వాలు గిరిజనులను అభివృద్ధి పథంలో నడిపించాలని తెలియజేశారు.గిరిజన కులంలో చైల్డ్ మ్యారేజ్ నివారించాలి ఎస్టీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల పట్ల గిరిజన ప్రజలకు అవగాహన కల్పించాలి ఎరుకల వాడల్లో సుగాలి వాడల్లో మంచినీరు వైద్యం విద్య మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనీ, గిరిజనులకు ఉన్నటువంటి 6./. రిజర్వేషన్ ప్రకారం మైదాన ప్రాంతాల్లో గిరిజనులకు రాజకీయంగా అవకాశాలు పెంచాలిఅదేవిధంగా కులవృత్తులు చేసుకునే వారికి కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇవ్వాలని బి.వీ.వీ:52 రద్దు చేయాలని,, గురుకులం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు పెంచాలని ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి కోరారు.మరీ ముఖ్యంగా ఎరుకల జాతి ఆదిమూలపురుషుడు మహారాజ్ ఏకలవ్య జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా జరిపే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనులు పార్టీలకు మతాలకు అతీతంగా ఏకమై పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేశవ నాయక్, డివిఎంసి సభ్యులు సాకే ముసలయ్య సాకే ఉమా, గుజ్జల శివ శంకర్ నాయక్ రమేష్

టీడీపీ నాయకుడు మల్లికార్జునను పరామర్శించిన మంత్రి పయ్యావుల కేశవ్

-త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన మంత్రి

అనంతపురంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్లికార్జునను పరామర్శిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఉరవకొండ నియోజకవర్గంలోని బెలుగుప్ప మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్లికార్జునను రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదివారం పరామర్శించారు. మల్లికార్జున అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆసుపత్రికి వెళ్లిన మంత్రి పయ్యావుల కేశవ్ మల్లికార్జున ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఆయన వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరి తదితరులు ఉన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

రక్తదానం అంనతపురం సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా స్థానిక గిరిజన భవన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్పతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రక్తదానం వల్ల ప్రాణదానం కలుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాలు పైబడి నుండి 50 కేజీల బరువు ఉండి 12 శాతం హేమోగోబిన్ కలిగిన ఎవరైనా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రక్తదానం పట్ల ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని సూచించారు. రక్తదానం చేసే వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా సుమారు రూ.3 లక్షల వరకు ప్రమాద ఇన్సూరెన్స్ సదుపాయం కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం శిబిరంలో రక్తదానం చేసిన రక్త దాతలకు జిల్లా కలెక్టర్, ఎస్టీ కమిషన్ సభ్యులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ కోఆర్డినేటర్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు భరత్, పిఆర్ఓ జీవన్ కుమార్, వివిధ గిరిజన సంఘాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు .2.55 లక్షల ఆర్థిక సాయం

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలవ

కనేకల్ ఆగస్టు 9: ప్రభాతవార్త

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. కనేకల్ మండలం హనకనహాళ్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయాన్ని ఆదివారం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తన చేతుల మీదుగా చెక్కుల రూపంలో అందజేశారు. హనకనహాళ్ గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ హనుమంతప్ప కుమారుడు కు 1,58,743, వాదే కురుబ సురేష్ ఎర్రిస్వామి కుమారుడు కు 74,258, బోయ సుమిత్ర బాలకృష్ణ భార్య కు 22,518 చొప్పున సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం మంజూరైంది. ముగ్గురు లబ్ధిదారులకు కలిపి మొత్తం 2,55,519 ఆర్థిక సాయం అందింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు అనారోగ్య సమయంలో ప్రభుత్వం అందించిన సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం తమ కుటుంబాలకు ఎంతో ఊరటనిచ్చిందని తెలిపారు. తమకు ఆర్థిక సహాయం అందేలా సహకరించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షుడు ఎస్.కె. మల్లికార్జున, కనేకల్ రూరల్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ వాల్మీకి నాగార్జున, తెలుగు యువత అధికార ప్రతినిధి విజయ్ వాల్మీకి, నాయకులు సోము, రఫీ తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనాలు లేవు... వసతులు లేవు...!

మొదటిపేజీ తరువాయి... ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డీఆర్, అర్బన్ కార్యాలయం ఖాళీ చేయాలని నోటీసులు:

జిల్లా కేంద్రంలోని జిల్లా రిజిస్టర్, అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఉంటున్న భవనాన్ని ఖాళీ చేయాలని భవనయజమాని గత కొంతకాలంగా అధికారులను కోరుతున్నారు. అయితే అధికారులు స్పందించకపోవడంతో కోర్టును ఆశ్రయించి వెంటనే ఖాళీ చేయాలని కోర్టు ద్వారా నోటీసులు జారీ ఇప్పించారు. అప్పుడు అధికారులు మరొక భవనంలోకి మారడానికి భవనాలు కోసం వెతికారు. అయితే ఎక్కడ భవనాలు దొరకలేదని చెబుతున్నారు. దీంతో చేసేదేమీ లేక ఉన్న భవనంలోనే కొనసాగుతున్నారు.

చర్యలు తీసుకుంటాం: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ డీఐజీ విజయలక్ష్మి

అనంతపురం జిల్లాలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించిన డీఐజీ, డీఆర్, పలు సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నమాట వాస్తవమే. స్థలాలు ఉన్నచోట సొంత భవనాలు నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నాము. అద్దె భవనాలు ఉన్న కార్యాలయాల్లో కూడా ఉద్యోగులకు వసతులు కల్పిస్తాం.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అదే జీవనాధారం-ఎమ్మెల్యే కాలవ

విత్తన బంతులను చెల్లుతున్న ఎమ్మెల్యే తదితరులు

రాయదుర్గం ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రకృతిని పరిరక్షించుకుంటేనే భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించగలమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. పర్యావరణ పరిరక్షణతో భూతాపాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని నగరవనంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్రామ వికాస్" కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి సోమా నీలకంఠ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన విత్తన బంతులను నగరవనంలోని వివిధ ప్రాంతాల్లో చల్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులను పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయడం అభినందనీయమన్నారు. చిన్న వయసు నుంచే ప్రకృతి పట్ల బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా భూతాపం పెరుగుతూ ఆందోళనకర పరిస్థితులు నెలకొంటున్నాయని, అడవులు తగ్గిపోవడం, పచ్చదనం క్షీణించడం, వాతావరణ కాలుష్యం వంటి కారణాలు దీనికి ప్రధాన కారణాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రకృతి నుంచి మన అవసరాలను తీర్చుకోవడం వరకు తప్పులేదని, అయితే అవసరాలకుమించి దురాశతో ప్రకృతివనరులను దోచుకుని పర్యావరణాన్నినాశనంచేస్తే తీవ్ర ప్రభావాలను భవిష్యత్తులో మరింతగా ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో "గ్రామ వికాస్" పేరుతో మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణకు ఆర్ఎస్ఎస్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. మంచిసమాజ నిర్మాణానికి అవసరమైన క్రమశిక్షణ కలిగిన మంచి పౌరులను తీర్చిదిద్దడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, తల్లిదండ్రులను గౌరవించడం, కుటుంబ విలువలను పెంపొందించడం వంటి కార్యక్రమాలను కూడా గ్రామ వికాస్ ద్వారా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సుమారు 15 వేల విత్తన బంతులను చల్లడం జరిగిందని తెలిపారు. వేప, అల్లనేరేడు, ఇతర పండ్లజాతులతోపాటు అటవీ జాతుల మొక్కల విత్తనాలనుకూడా విత్తనబంతులద్వారా నాటిన ట్లుచెప్పారు. రాబోయే రోజుల్లో ఇవి మొలకెత్తి ఏపుగాపెరిగి పర్యావరణ పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాల్లో విత్తన బంతులను చల్లే కార్యక్రమాలను ప్రభుత్వం కూడా చేపడుతోందని ఆయన తెలిపారు. భూతాపాన్ని తగ్గించడం, పచ్చదనాన్ని పెంచడం, పర్యావరణాన్ని పరిరక్షించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. ఆర్ఎస్ఎస్, అటవీశాఖ సంయుక్తఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పట్ల ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సంతృప్తి, సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సమాజం పట్ల, పర్యావరణ పరిరక్షణ పట్ల ఎంతో బాధ్యతతో చిన్న వయసులోనే విత్తన బంతులు తయారుచేసిన పిల్లలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, 31 వ వార్డు ఇంఛార్జి ఎల్లప్ప, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజరి శివ, క్లస్టర్ ఇంఛార్జిలు పురుషోత్తం, ఇనాయత్,దబ్బిడి శివ, రావుత్ రాజశేకర్,జమీల్ ఖాన్, హరిజన ఆనంద్, నాగరాజు,బళ్లారి జ్యోతి, బేకరీ తిప్పేస్వమి,వేణు, చిదానంద,ఆటో వెంకటేశులు,ధనర్జున,నాయకుల తిప్పేస్వమి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- సంకల్పంతో గిరిజనులు ఎదగాలి - ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
- ప్రతి ఒక్కరూ తమ పిల్లలను విద్యావంతులుగా చేయాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- గిరిజన సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప

ఆదివాసి దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

గిరిజనుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, గిరిజనులు మంచి సంకల్పంతో అలాగే ఎదగాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబంలోని తమ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని గిరిజన భవన్‌లో ప్రపంచఆదివాసి దినోత్సవం ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప, రాష్ట్ర ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు సభావత్ సోమ్లా నాయక్ పాల్గొన్నారు. అలాగే వివిధ గిరిజన సంక్షేమ, అభివృద్ధి సంఘాల ప్రతినిధులు, గిరిజన గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పలువురు గిరిజన మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తొలుత ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. 1994 "సం" డిసెంబర్ 23న ఆదివాసుల హక్కుల పరిరక్షణ కొరకు అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవంను ప్రతి సంవత్సరం ఆగస్టు 9వ తేదీన నిర్వహించాలని ఐక్యరాజ్య సమితిలోని మానవ హక్కుల, రక్షణ సబ్ కమిషన్ తీర్మానించి ఆమోద ముద్ర వేసిందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాలలోని ఆదివాసుల మానవ హక్కుల పరిరక్షణ పర్యావరణం అభివృద్ధి విద్యా. వైద్య రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి సహకారం అందించడమే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ ముఖ్య ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. అలాగే ఎస్టీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా బాల్యవివాహాల నిర్మూలనకు ప్రభుత్వానికి సహకరించాలని, క్షేత్రస్థాయిలో ఆయా గిరిజన ప్రాంతాల గ్రామాలలో ఉత్సవ వేడుకలు జరిగినప్పుడు గ్రామ దేవత సమక్షంలో బాల్య వివాహాలు జరిపించమని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞను పూనుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ డెవలప్మెంట్, ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అవసరాలను గుర్తించి గిరిజన ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ప్రభుత్వం 100 శాతం రాయితీతో మరియు 10 ఎకరాల్లోపు ఉన్న ఇతరరైతులకు 90 రాయితీతో ఏపీఎంఐపి ద్వారా సూక్ష్మసేద్యపరికరాల మంజూరు చేస్తున్నదని చిన్న, సన్న కారు పెద్ద కారు రైతులకు 50 శాతం రాయితీతో స్ప్రింకర్లను అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగులైన బి.ఈ.డి, టిటిసి చేసిన గిరిజన యువతి యువకులకు ఉచితంగా డీఎస్సీ 2024 కోచింగ్ ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు.

గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్టీ కమిషన్ సభ్యులు పి.వెంకటప్ప మాట్లాడుతూ.. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల జీవితాల్లో వెలుగు రేఖలు నింపడానికి ప్రోత్సహిస్తున్నదని, అర్హులకు ఉపకార వేతనాలు మంజూరు చేయడంతో పాటు రైతు భరోసా పథకం కింద గిరిజన రైతుల భూములకు ఏడాదికి పెట్టుబడి మంజూరు తద్వారా గిరిజన రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల వ్యక్తిగత ఆవాస స్థితిగతులను మెరుగుపరిచే దిశగా సంక్షేమ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

గిరిజన సమస్యలు పరిష్కరించాలని వినతి :

జిల్లాలోని గిరిజన తండాలు కాలనీలు , గురుకుల పాఠశాలలు, బాల బాలికల హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలను గుర్తించి ఖాళీలను భర్తీ చేయాలని, క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించి ఆయా గ్రామాలలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈసందర్భంగా వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సాంస్కృతిక గిరిజన నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కుష్బూ కొఠారి, ప్రిన్సిపాల్ లు మసూద్ వలి, ప్రవీణ్ కుమార్, కేశవ నాయక్, జిల్లా డివిజన్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే ముసలయ్య మోహన్ మరియు గిరిజన సంఘాల నాయకులు పోలా మహేష్, సాకే వీరాంజనేయులు, మహేష్ నాయక్ బంజారా సంగ అధ్యక్షులు శివ శంకర్ నాయక్, అశ్వర్థ నాయక్, శ్రీమతి కావేటి ఉమా మహేశ్వరీ, సాకే ముసలయ్య, మల్లికార్జున నాయక్, ముత్యాలమ్మ, రవి కుమార్ నాయక్, పాల్యా రామాంజనేయులు నాయక్, రాజేష్ నాయక్, పామిడి రమేష్ నాయక్, సురేష్ నాయక్, సాకే గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యవిమర్శను శాస్త్రీయ స్థాయికి తీసుకుపోవాలి

- నెల్లుట్ల వేణుగోపాల్ - మానవ సంబంధాల చిత్రణే సాహిత్యం : ఆచార్య రాచపాలెం
- ముగిసిన అరసం "సాహిత్య విమర్శ పాఠశాల"

మాట్లాడుతున్న నెల్లుట్ల వేణుగోపాల్

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

సాహిత్య విమర్శ ఒక మేధోప్రక్రియ, చర్చ, సంవాదం లాంటిదని, అభ్యుదయవాదులు సమిష్టికృషితో విమర్శను శాస్త్రీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రముఖ సాహితీవేత్త "వీక్షణం" పత్రిక సంపాదకులు నెల్లుట్ల వేణుగోపాల్ అన్నారు. సమాజాన్ని పరావర్తనం చెందించేదే సాహిత్యమన్నారు. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో "సాహిత్య విమర్శ పాఠశాల" రెండు రోజులపాటు ఘనంగా సాగింది. ఆర్డీటి ఎకాలజీ సెంటర్లో ఆదివారం జరిగిన తరగతులకు, సభలకు, అరసం జిల్లా అధ్యక్షులు భీమిరెడ్డి ఈశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు. "సాహిత్య విమర్శ విభిన్న ధోరణులు", "మార్క్సిస్ట్ సాహిత్య విమర్శ" అనే అంశాలపై ఎన్.వేణుగోపాల్ సుదీర్ఘంగా ఉపన్యసించారు. "సాహిత్య విమర్శ వికాసం" అనే అంశంపై అరసం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ప్రముఖ కవి, విమర్శకులు తూముచర్ల రాజారామ్ "విమర్శకుని అనుభవాలు" చక్కగా వివరించారు. వేణుగోపాల్ మాట్లాడుతూ.. సాహిత్య విమర్శకులు విస్తృత అధ్యయనం, నిరంతర సాధన కొనసాగించాలన్నారు. ప్రపంచీకరణ తర్వాత, అసహన రాజ్యం మొదలయ్యాక ప్రజాస్వామిక చర్చకు అవకాశం లేకుండా పోయిందన్నారు. సృజనకారుల్లో కూడా కీర్తికాంక్ష పెరిగి, విమర్శను, సవరణను అంగీకరించలేని ఒక స్థితి నెలకొందన్నారు. విమర్శకులకు సాహిత్య చరిత్ర మీద స్థూలమైన అవగాహన ఉండాలని, సృజనకారుల కన్నా ఎక్కువ అధ్యయనం చేయాలని సూచించారు. సామాజిక, రాజకీయ, సాంస్కృతిక అవగాహనను పెంచుకోవాలన్నారు. భిన్నరంగాల పట్ల విహంగ వీక్షణం చేసి మేధావిగా ఉండాలన్నారు. ఉపపత్తులతో గుణ, దోష విచారణ చేసినప్పుడే శాస్త్ర ప్రతిపత్తి సంతరించుకుంటుందన్నారు. ఆధునిక సాహిత్య విమర్శలో వైజ్ఞానిక వాదం, ఆస్తిత్వ, వాచక కేంద్ర, రూపవాద ప్రక్రియవాద, ఆధునికానంతర, పర్యావరణ వాద, సత్యానంతర, సామాజిక శాస్త్ర సాహిత్య విమర్శ, ఉపాంత వర్గాల వాద విభిన్న ధోరణులున్నాయన్నారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనా సిద్ధాంత పత్రం, సదస్సు పత్రాలు ప్రామాణికంగా వుండాలని సూచించారు. సాహిత్య విమర్శకులు మరింత విరివిగా రావాలని, తర్క వితర్కాలు, వాద వివాదాల ద్వారా కూడా సాహిత్య విమర్శ అభివృద్ధి చెందిందన్నారు. తెలుగులో 8 దశాబ్దాల చరిత్ర గల మార్క్సిస్టు సాహిత్య విమర్శ మీద మరింతగా పరిశోధించాల్సి ఉందన్నారు. కేంద్ర సాహిత్యఅకాడమీ అవార్డుగ్రహీత, ఏపీ అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు, సుప్రసిద్ధ సాహితీ విమర్శకులు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. మానవ సంబంధాల చిత్రణే సాహిత్యమన్నారు. ఈ కార్యక్రమంలో అరసం రాష్ట్ర కార్యదర్శులు శరత్ చంద్ర జ్యోతిశ్రీ, ఏఎంఆర్ ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.తన్నీరు నాగేంద్ర, ప్రముఖ సాహితీవేత్తలు డాక్టర్ శాంతి నారాయణ, గుత్తా హరిసర్వోత్తమ నాయుడు, మానవహక్కుల వేదిక నాయకులు ఎస్ఎం భాష, ఏ.చంద్రశేఖర్, ఎస్వీ యూనివర్సిటీ తెలుగు విభాగ అతిథి అధ్యాపకులు డాక్టర్ ఎం.ఆదిశేషయ్య, కవులు అశేరా, మధుర శ్రీ, డాక్టర్ జూటూరి షరీఫ్, డాక్టర్ అనితమ్మ, ద్రాక్షాయణి, హేమలత, స్వర్ణలత, పుల్లా రామాంజనేయులు, గంగిరెడ్డి విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

- నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 9 ప్రభాతవార్త

మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, ఫిర్యాదుల కు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు యొక్క అర్జీలు నమోదు చేసుకోవడా నికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100 అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్, రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రశాంతి నిలయంలో ఆకట్టుకున్న కవిం కవీనాం నృత్య రూపకం

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 9 ప్రభాతవార్త

మాట్లాడుతున్న ఏలూరు జిల్లా అధ్యక్షులు

ఏలూరు జిల్లా భక్తుల రెండు రోజుల పార్తీ యాత్ర ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం బాల వికాస్ విద్యార్థులు, సాయి యువత ప్రదర్శించిన "కవిం కవీనాం" - నృత్య రూపకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా సాహిత్య సృజన, ఆధ్యాత్మిక సందేశం, మానవతా విలువలను ప్రతిబింబిస్తూ సంభాషణలు, పద్యాలు, గీతాలు, నృత్యాలతో ఈ రూపకాన్ని రూపొందించారు. భగవాన్ తల్లిదండ్రులతో పాటు ప్రముఖ సాహితీవేత్తలు, సంగీత కళాకారులు పాల్గొన్నట్లు చూపించిన దివ్య సభ నేపథ్యంగా, స్వామి రచించిన కవితలు, పాటలు, కథలు, ఉపన్యాసాల్లోని అద్భుతమైన లోతును కళాకారులు ఆవిష్కరించారు. ప్రత్యేకంగా వాహినీ గ్రంథాలను ఆధ్యాత్మిక జ్ఞానానికి తరగని నిధులుగా పరిచయం చేస్తూ, క్లిష్టమైన ఆధ్యాత్మిక సత్యాలను భగవాన్ ఎంత సరళమైన భాషలో, కథలు మరియు నిత్యజీవిత అనుభవాల ద్వారా వివరించారో నృత్య రూపకం ద్వారా చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షుడు శశిశేఖర్ రావు మాట్లాడుతూ, భగవాన్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విస్తృత సేవా కార్యక్రమాలను వివరించారు. గ్రామసేవ స్ఫూర్తితో 100 గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భగవాన్ సందేశమైన "అందరినీ ప్రేమించు - అందరికీ సేవ చేయ్యి" అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం పుట్టపర్తి పురవీధుల గుండా ఏలూరు జిల్లా భక్తులు సత్య సాయి పల్లకి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి పురవీధులు సత్యసాయి నామంతో మారుమ్రోగాయి.

నృత్యం చేస్తున్న బాలవికాస్ చిన్నారులు

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గుంటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997- 98 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల బృందం చిత్రం

పుట్టపర్తి, ఆగస్టు 09, ప్రభాతవార్త

పెనుకొండ మండలం గుట్టూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 199798 విద్య సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ తమ